

బ్యాంక్‌కాలనీలో అక్షింతలను ఊరేగింపుగా తీసుకొస్తున్న కాలనీ అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్

ఇంటింటికీ అయోధ్య రామయ్య అక్షింతలు

నిర్విరామంగా కొనసాగుతున్న పంపిణీ కార్యక్రమం



అక్షింతలను తలపై మోసుకొస్తున్న మాజీ మంత్రి ఈటల రాజేందర్



కొంపల్లిలో అక్షింతలను అందజేస్తున్న మాధురి శివాజీ రాజు

దుండిగల్: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన రామయ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. దూలపల్లి చౌరస్తా హనుమాన్ దేవాలయం నుంచి సాయి కృప అపార్ట్‌మెంట్స్‌లోని సాయిబాబా గుడి వరకు శోభాయాత్ర నిర్వహించారు. మేల తాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తులు అడుగడుగునా మంగళహారతులు ఇచ్చి రాముల వారి అక్షింతలకు స్వాగతం పలికారు.

◆ ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరుగనుందన్నారు. అదే రోజు సాయంత్రం ప్రతి ఇంట్లో దీపాలు వెలగించి వేడుకలు చేసుకోవాలని ఈటల రాజేందర్ కోరారు. సతీష్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ప్రశాంత్‌గౌడ్, కొంపల్లి బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీవిద్య, సువర్ణ, రాజిరెడ్డి, సెన్సార్ బోర్డు మెంబర్ సరితా రావు మాధురి మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

◆ బ్యాంక్‌కాలనీలోని అన్ని వీధుల్లో శోభాయాత్ర నిర్వహించి ఇంటింటికీ రామయ్య అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, కృష్ణగౌడ్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

◆ ఎన్‌సీఎల్ నార్త్, నోబెల్ ఎన్‌క్లేవ్ కాలనీలో ఇంటింటికీ అయోధ్య రామయ్య అక్షింతలతో పాటు కరపత్రాలు, అయోధ్య రాముడి గుడి చిత్రపటాన్ని శివాజీరాజు మాధురి అందజేశారు. ఈ కార్యక్రమంలో రమారెడ్డి, సంతోషి, సత్య, ఇందు, సంతోష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

నిద్రపోతున్న విజిలెన్స్

- నిబంధనలకు మించి విద్యుత్ మీటర్ల ఏర్పాటు
- ప్యానల్ బోర్డులు ఏర్పాటు చేయకుండానే మీటర్లు బిగిస్తున్న వైనం
- పట్టించుకోని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు



గతేడాది డిసెంబర్ 28న 'సాక్షి'లో ప్రచురితమైన కథనం



ప్రాగా టూల్స్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా విడివిడిగా ఏర్పాటు చేసిన విద్యుత్ మీటర్లు

కుత్బుల్లాపూర్: విద్యుత్ మీటర్ల ఏర్పాటు విషయంలో లైన్‌మెన్‌లు చేతివాటం ప్రదర్శిస్తూనే ఉన్నారు. దీంతో విద్యుత్‌శాఖ ఖజానాకు భారీగా గండి పడుతోంది. మేడ్చల్ డివిజన్ కుత్బుల్లాపూర్ ఏడీఈ పరిధిలో ప్రాగాకాలనీలో ఓ ఇంటి నిర్మాణం పూర్తి కాగా నాలుగు మీటర్ల కంటే ఎక్కువగా ఏర్పాటు చేస్తే ప్యానల్ బోర్డు తప్పనిసరి. కానీ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వివిధ కాలనీలు, ప్రధాన రోడ్లపై నిర్మిస్తున్న నిర్మాణాలకు లంచాలు తీసుకుని మీటర్లు బిగిస్తున్నారు.

◆ ఇటీవల సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డులో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన నిర్మాణానికి రెండు త్రీఫేజ్ మీటర్లు, ఆరు సింగిల్ ఫేస్ మీటర్లు ఇచ్చిన విషయంపై 'సాక్షి'లో వచ్చిన కథనం మర్చిపోకముందే తాజాగా మరో సంఘటన జీడిమెట్ల డివిజన్ ప్రాగాకాలనీలో ఒకే ఇంటికి ఆరు సింగిల్ ఫేజ్ మీటర్లు ఏర్పాటు వెలుగులోకి రావడం విశేషం.

◆ స్థానికంగా విధులు నిర్వహించే లైన్‌మెన్ గత ఏడు సంవత్సరాలుగా ఇక్కడే ఉంటూ కొత్తగా వచ్చే అధికారులను తన గుప్పెట్లో ఉంచుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అడ్డగోలుగా సంపాదించాడని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ లైన్‌మెన్‌కు మేడ్చల్ డివిజన్ ఓ ఉన్నతాధికారి అండదండగా ఉండడం మూలంగా రెచ్చిపోతున్నాడని తోటి ఉద్యోగులే పెదవీరుస్తున్నారు.

చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు...

మేడ్చల్ విద్యుత్ డివిజన్ పరిధిలో చోటు చేసుకుంటున్నా అక్రమాలపై విజిలెన్స్ విభాగం అధికారులు వివరిస్తున్న తీరు పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. ఒకే ఇంటికి అధిక సంఖ్యలో మీటర్లు బిగిస్తే విజిలెన్స్ విభాగం అధికారులు తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది. కానీ ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై ఇప్పటి వరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

◆ ఇటీవల సుభాష్ నగర్ పైప్‌లైన్ రోడ్డులో జరిగిన సంఘటన విషయంపై డిసెంబర్ 28వ తేదీన 'సాక్షి'లో వచ్చిన కథనం ఆధారంగా సంబంధిత లైన్‌మెన్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ మేడ్చల్ డివిజన్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి జోక్యంతో విజిలెన్స్ విభాగం అధికారులు విచారణ చేపట్టకుండానే వెళ్లిపోవడం విశేషం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పూర్తి విచారణ చేపట్టి విద్యుత్తు ఆదాయానికి గండి కొట్టే వారిపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



ఉన్నత అధికారులకు నివేదిక అందజేస్తా..

సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డులో అక్రమంగా బిగించిన 8 మీటర్లను గుర్తించి ఫొటోలు తీసుకున్నానన్నారు. ఎస్ఈ, డీఈ, ఏడీఈలు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో బిజీగా ఉండడం మూలంగా నివేదిక అందజేయలేకపోయామని తెలిపారు. 6వ తేదీ తర్వాత నివేదిస్తానని పేట్‌బషీరాబాద్ విద్యుత్ ఏఈ జ్ఞానేశ్వర్ 'సాక్షి'అడిగిన వివరణకు సమాధానం ఇచ్చారు.

సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి



టీఎస్‌యూటీఎఫ్ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘం నేతలు

చింతల్: పదోన్నతులు, బదిలీల కార్యక్రమం వెంటనే ప్రారంభించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) కుత్బుల్లాపూర్ విభాగం డిమాండ్ చేసింది. శుక్రవారం కుత్బుల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో అర్ధంతరంగా ఆగిపోయిన పదోన్నతులు, బదిలీలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. పదోన్నతులు, బదిలీలకు ఉన్న అడ్డంకులను తొలగించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధ్యక్షుడు జయసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. పేరుకుపోయిన పెండింగ్ బిల్లులను విడుదల చేసి పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, కమల్‌సింగ్, సుఖ్‌దేవ్, గొడుగు శ్రీనివాస్, పురుషోత్తం, కుమారస్వామి, కె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



కొంపల్లిలో జరిగిన అయ్యప్ప పడిపూజలో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: కొంపల్లిలోని పులి కుమార్‌గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలాధారుల ఆలపించిన గీతాలు, భజనలు, అయ్యప్ప నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది.

లారీలో చెలరేగిన మంటలు

సకాలంలో మంటలను ఆర్పేసిన ఫైర్ సిబ్బంది



మంటలను ఆర్పి వేస్తున్న ఫైర్ సిబ్బంది

దుండిగల్: ఔటర్ రింగ్ రోడ్డుపై ఓ లారీలో మంటలు చెలరేగాయి. ఫైర్ సిబ్బంది సకాలంలో చేరుకుని మంటలను ఆర్పి వేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. బ్లూడాట్ సంస్థకు చెందిన భారీ కంటైనర్ డెలివరీ లోడ్డుతో ఢిల్లీ నుంచి బెంగుళూరుకు వెళ్తోంది. ఈ క్రమంలో దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై ఎగ్జిట్ 5 సమీపంలో లారీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన లారీ డ్రైవర్, క్లీనర్ అందులో నుంచి కిందకి దూకేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. సుమారు 30 శాతం మేరకు సామగ్రి ఖాళీ అయినట్లు సమాచారం. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్లైవుడ్ షెడ్డులో అగ్నిప్రమాదం

జగద్గిరిగుట్ట: అకస్మాత్తుగా చెలరేగిన మంటలతో స్థానికులు ఆందోళనకు గురైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారం, ద్వారకానగర్‌లో నెమదాన్ చౌదరి ప్లైవుడ్ దుకాణం ఉంది. దీంతో పాటు ఇటీవలే సమీపంలో ఉన్న ఒక షెడ్డును అద్దెకు తీసుకొని పనులు జరుపుతున్నారు. కాగా శుక్రవారం మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా మంటలు వచ్చాయి. షెడ్డులో పనిచేస్తున్న వారు గమనించి ముందుగానే బయటకు రావడం ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో మంటలను అదుపులోకి వచ్చాయి. మంటలు ఎలా వ్యాపించాయి గల కారణాలు, ఎంతవరకు నష్టం వాటిల్లింది అనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

ప్రజల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నాం

కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంతరెడ్డి



సుభాష్‌నగర్‌లో ప్రజాపాలన కేంద్రంలో ప్రజలతో మాట్లాడుతున్న కొలన్ హన్మంతరెడ్డి

కుత్బుల్లాపూర్: ఎన్నికల హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. శుక్రవారం సుభాష్‌నగర్‌లోని అభయ హస్తం దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని ఆయన సందర్శించి దరఖాస్తుదారులతో మాట్లాడారు. తమది ప్రజా ప్రభుత్వమని.. ప్రజల సంక్షేమమే పరమావధిగా సీఎం రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని పేర్కొన్నారు.

◆ **రెండు సర్కిళ్ల పరిధిలో 11,013 దరఖాస్తులు**

గాజులరామారం సర్కిల్‌లోని జగద్గిరిగుట్ట డివిజన్‌లో 1221, గాజులరామారం డివిజన్‌లో 1810, చింతల్ డివిజన్‌లో 884, సూరారం డివిజన్‌లో 1239 మొత్తం 5154 దరఖాస్తులు వచ్చాయి. అదే విధంగా కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని రంగారెడ్డినగర్ డివిజన్‌లో 933, సుభాష్‌నగర్ డివిజన్‌లో 1718, కుత్బుల్లాపూర్ డివిజన్‌లో 1683, జీడిమెట్ల డివిజన్‌లో 1525 మొత్తం 5859 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

పార్కు గ్రౌండ్‌లో నీటిబోరు ప్రారంభం

సుభాష్‌నగర్: ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి అన్నారు. శనివారం సుభాష్‌నగర్ డివిజన్ సూరారం కాలనీలోని నల్లపోచమ్మ ఆలయం సమీపంలో ఉన్న పార్కు గ్రౌండ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన నీటి బోరును ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ.. స్థానికులు ఏ సమస్య ఉన్నా తాను అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

వైభవంగా మిద్దె మైసమ్మ ఆలయ ప్రారంభోత్సవం

దుండిగల్: ఆలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి అన్నారు. దుండిగల్‌లో నూతనంగా నిర్మించిన మిద్దె మైసమ్మ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, నరసింహ, సదానందం, రమేశ్, కుమ్మరి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి

ట్రాఫిక్ పోలీసుల వినూత్న ఆలోచన

చలాన్ విధించి.. నంబర్‌ప్లేట్ బిగించి



పోలీసులు స్వాధీనం చేసుకున్న నంబర్ ప్లేట్లు లేని వాహనాలు

కుత్బుల్లాపూర్: అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు వినూత్న తరహాలో వాహనాల తనిఖీలు చేపట్టారు. నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలను గుర్తించి చలానా విధించి కొత్త నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేయించారు. అల్వాల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుచిత్ర, దూలపల్లి చౌరస్తా, కొంపల్లి, జీడిమెట్ల తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వాహనాల తనిఖీ చేశారు. ముఖ్యంగా నంబర్ ప్లేట్లు లేకుండా వెళ్తున్న వాహనాలను గుర్తించి ఆపారు. వారి వద్ద ఉన్న పత్రాలను చూసిన తర్వాత జరిమానా విధించి కొత్తగా నంబర్ ప్లేట్లు తయారు చేసి బిగించే ఏర్పాట్లు చేయడం విశేషం.



కొత్త నంబర్ ప్లేట్లతో వాహనదారులు

క్రీడల్లో రాణించి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి



విద్యార్థులను అభినందిస్తున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

కుత్బుల్లాపూర్: విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన భూమ్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 20 మంది విద్యార్థులు త్వరలో జరగనున్న జాతీయ స్థాయి చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, కరాటే మాస్టర్ కృష్ణలు జగ్గారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించి శుభాకాంక్షలు తెలిపారు. చాంపియన్‌షిప్‌కు తరలి వేళ్లే విద్యార్థులకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. పోటీల్లో విజేతలు గెలుపొంది తిరిగి రావాలని ఆకాంక్షించారు.

గ్రామదేవతలను దర్శించుకుంటే మానసిక ప్రశాంతత



ఎమ్మెల్యే వివేకానంద్‌ను సత్కరిస్తున్న ఇంతేజామి కమిటీ జామియా మసీద్ సభ్యులు

కుత్బుల్లాపూర్: వాతావరణంలోని మార్పులతో సోకే మహమ్మారుల నుంచి ప్రజలను కాపాడే చల్లని దైవం మైసమ్మ తల్లి అని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. దుండిగల్‌లో నూతనంగా నిర్మించిన మిద్దె మైసమ్మ ఆలయంలో శుక్రవారం జరిగిన అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామదేవతలను దర్శించుకుంటే మానసిక ప్రశాంతత చేకూతుందన్నారు. అమ్మవారు ప్రజలందరికీ సుఖ సంతోషాలను ప్రసాదించాలన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్‌యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజుయాదవ్, కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణయాదవ్, గోపాల్‌రెడ్డి, ఆనంద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

◆ సూరారం డివిజన్ జైదుర్గాభవానీ కాలనీలో గోకుల యాదగిరి గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప మహాపూజలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ డివిజన్ల అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, వార్డ్ సభ్యుడు వెంకటస్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

◆ షాపూర్‌నగర్ ఇంతేజామి కమిటీ జామియా మసీద్‌లో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే వివేకానంద్‌కు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సత్యనారాయణ, ఇంతేజామి కమిటీ జామియా మసీద్ అధ్యక్షుడు అఫ్జల్, మొహమ్మద్ నజీరుద్దీన్, మహమ్మద్ అమీర్ ఖాన్ తదితరులు ఉన్నారు.

జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్‌గా పి.శ్రీనివాసరావు



జీడిమెట్ల: జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా పి.శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు మాదాపూర్ సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై జీడిమెట్ల ఠాణాకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎం.పవన్ బదిలీలో భాగంగా సీసీఎస్ రాజేంద్రనగర్‌కు బదిలీ అయ్యారు.

కేలండర్ ఆవిష్కరణ

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట డివిజన్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర కేలండర్‌ను శుక్రవారం కార్పొరేటర్ జగన్ ఆవిష్కరించారు. విశ్వకర్మ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సంఘం సభ్యులు బాలబ్రహ్మాచారి, రవీంద్రచారి, రాజు, కమలాకర్, మల్లాచారి, భిక్షపతి, రవీందర్, బీఆర్ఎస్ నాయకులు రుద్ర అశోక్, జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురి అదృశ్యం

జగద్గిరిగుట్ట: ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఓ వృద్ధురాలు అదృశ్యమైన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాధవరంకాలనీ, జగద్గిరిగుట్టకు చెందిన వసంతకుమారి(62) తన కూతురు శ్రీలక్ష్మితో ఉంటుంది. వీరి మధ్య ఎటువంటి గొడవలు లేవన్నారు. గురువారం ఉదయం 4గంటల సమయంలో కూడా ఇంట్లోనే ఉందని లేచి చూసేసరికి కనిపించలేదని బాధితురాలు శ్రీలక్ష్మి తెలిపింది. ఎంత వెతికినా ఆచూకీ లభించక పోవడంతో పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఊరెళ్లిన వ్యక్తి..

జగద్గిరిగుట్ట: ఊరికి వెళ్లి వస్తానని చెప్పి ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జగద్గిరిగుట్టకు చెందిన భిక్షపతి(48), సరోజ భార్యాభర్తలు. బుధవారం సాయంత్రం ఊరికి వెళ్లి వస్తానని తన భార్యకు చెప్పి తనకు ఉన్న ప్యాసింజర్ ఆటోలో బయలుదేరాడు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భర్తతో గొడవపడి..

జగద్గిరిగుట్ట: భర్తతో గొడవపడి ఓ మహిళ ఇంట్లో నుంచి వెళ్లపోయిన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారం, చంద్రగిరినగర్‌కు చెందిన సమ్రీన్ బేగం(20), హబీబ్ ఖాన్ భార్యభర్తలు. నెల రోజులుగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. గురువారం ఉదయం 11గంటల సమయంలో ఎప్పటిలాగే చిన్న గొడవ కాస్తా పెద్దది కావడంతో చెప్పపెట్టకుండా ఇంట్లో నుంచి వెళ్లపోయింది. కుటుంబ సభ్యుల, చుట్టు పక్కల ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నేడు సాక్షి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

వేదిక: భాగ్యలక్ష్మి కాలనీలోని నేతాజీ హైస్కూల్

కుత్బుల్లాపూర్: సంక్రాంతి సంబరాలు నేపథ్యంలో 'సాక్షి', భాగ్యలక్ష్మి కాలనీలోని నేతాజీ హైస్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30గంటల నుంచి 11గంటల వరకు జరిగే ఈ పోటీల్లో మహిళలు పాల్గొనాలని స్కూల్ కరస్పాండెంట్ చింతల మహేష్‌కుమార్ యాదవ్ తెలిపారు. ప్రతమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు. ముగ్గులు వేసేందుకు వచ్చే మహిళలు తమ వెంట రంగులు తెచ్చుకోవాలని కోరారు.



నేడు అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ

నిజాంపేట్: బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్ సంచాలన సమితి ఆధ్వర్యంలో శనివారం అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమితి సంయోజకులు రామచంద్రనాయక్, బుద్దే శ్రీనివాస్‌లు ఓ ప్రకటనలో తెలిపారు. అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ జన్మభూమి పూజిత అక్షింతలు, ఆలయ చిత్రపటాన్ని అందజేస్తామన్నారు. రాజీవ్‌గాంధీ నగర్, హిల్ కౌంటీ, పూజిత ఎన్‌క్లేవ్, సత్యం వ్యాలీ, సత్యం హైట్స్, విస్పర్ వ్యాలీ, జైదీపిక ఎస్టేట్స్, ఎస్వీఎస్ ఆభరణ, కాకతీయ, కెజిఎమ్ కాలనీలు, శ్రీనిధి హిల్ పార్క్, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి అక్షింతలు అందిస్తామని పేర్కొన్నారు. ఇది సమస్త హిందువులతో నిర్వహిస్తున్న కార్యక్రమమని, ప్రతి హిందువు రామ సేవకులై ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

ఘనంగా శివశివానీ సమన్వయ్ వేడుకలు

కుత్బుల్లాపూర్: కొంపల్లిలోని శివశివానీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో శుక్రవారం 25వ సమన్వయ్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సమన్వయ్‌ను కళాశాల ప్రెసిడెంట్ ఆర్తి సంపతితో పాటు హెచ్ఎస్‌బీసీ గ్లోబల్ సర్వీసెస్ సెంటర్ ఎండీ అండ్ హెడ్ మమత మాదిరెడ్డి, సెక్రెడ్ విద్యా స్టాఫింగ్ సోల్యూషన్స్ ఎండీ శిరీష, ముఖ్యఅతిథులు హాజరైన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఫెస్ట్‌లో పలు రాష్ట్రాలకు చెందిన 1500 మంది విద్యార్థులు పాల్గొననున్నారు. ఫెస్ట్‌లో భాగంగా వివిధ పోటీలకు సంబంధించి సర్తాజ్ ఆఫ్ సమన్వయ్ ట్రోఫీని ఆవిష్కరించారు.

◆ ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మారుతున్న సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకున్నప్పుడే విద్యార్థులు రాణించగలరన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రెసిడెంట్ డా. శైలేష్ సంపతి, వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, డైరెక్టర్ డా.రమణారావు, సమన్వయ్ కో.ఆర్డినేటర్లు డా.హరీష్, డా.విజయలక్ష్మి, డా.అర్జిత్, డా.అన్నపూర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



సమన్వయ్-25 బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల ప్రెసిడెంట్ ఆర్తీ సంపతి, అతిథులు

ఎంఎల్‌ఆర్‌ఐటీలో ప్రాజెక్ట్ ఎక్స్ పో



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్ మర్రి శ్రేయారెడ్డి

దుండిగల్: దుండిగల్‌లోని ఎంఎల్‌ఆర్‌ఐటీ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, హెచ్‌అండ్ఎస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఎక్స్‌పోను నిర్వహించారు. స్మార్ట్ అగ్రికల్చర్, హెల్త్‌కేర్ టెక్నాలజీ, ఎడ్యుకేషనల్ టూల్స్, త్రినేత్ర (కంటి వ్యాధి డిటెక్టర్) వివిధ వ్యాధులను గుర్తించడానికి ఏ-వన్ సాంకేతిక వినియోగం, స్వరాన్ని మార్చే వెబ్ అప్లికేషన్ తదితర ప్రాజెక్ట్‌లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌ఆర్ ఐటీ కళాశాల డైరెక్టర్ మర్రి శ్రేయారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రాజెక్ట్‌లను తిలకించారు. ఈ కార్యక్రమంలో సీఐఈ ఇన్‌చార్జ్ డాక్టర్ వై.బలరాం, ప్రిన్సిపాల్ డా. కె.శ్రీనివాస్‌రావు, కోఆర్డినేటర్లు డా.మనోజ్, డా.పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.